తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
సోమవారం
02 ఫిబ్రవరి 2026
పేజీలు : 12
Follow :



# కేసీఆర్‌పై కక్ష సాధింపు

- ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే కేసీఆర్‌కు సిట్ నోటీసులు
- కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ మానుకోవాలి : మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి
- బీఆర్ఎస్ శ్రేణుల భారీ బైక్ ర్యాలీ, నల్ల జెండాలతో నిరసన



**జడ్చర్ల, ఫిబ్రవరి 1 (జనంసాక్షి):** ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కక్ష సాధింపు చర్యలో భాగమే సిట్ నోటీసులు, విచారణ అని మాజీ మంత్రి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సి. లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ జడ్చర్ల నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి. ఈ మేరకు మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి నాయకత్వంలో ఆదివారం జడ్చర్ల పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి, సిగ్నల్ గడ్డ చౌరస్తాలో 167వ జాతీయ రహదారిపై బైఠాయించారు. నల్ల బ్యాడ్జీలు, నల్ల జెండాలు ప్రదర్శిస్తూ సీఎంకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వంలో జరుగుతున్న స్కామ్‌లు, అంతర్గత కలహాల నుండి ప్రజల దృష్టి మళ్లించడానికి కేసీఆర్ పై తప్పుడు కేసులు, విచారణల పేరుతో డ్రామాలు ఆడుతున్నారని, వీటిని తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీలు, 420 వాగ్దానాలను అమలు చేయడంలో వైఫల్యం చెందిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంపై శ్రద్ధ చూపాలని సూచించారు. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**నంగునూరు మండల వ్యాప్తంగా గ్రామాల్లో**

నంగునూరు, ఫిబ్రవరి 1(జనం సాక్షి) నంగునూరు మండలం వ్యాప్తంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై అక్రమ నోటీసులు, సిట్ విచారణ కు నిరసనగా అన్ని గ్రామాల్లో బిఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ లోపలి పేజీల్లో...



# పడిపోయిన టమాటా ధరలు

**25 కిలోల బాక్స్ రూ. 50**



నారాయణపేట ఫిబ్రవరి1 (జనం సాక్షి): రోజు రోజుకు తగ్గుముఖం పట్టిన టమాటా ధరలను చూసి రైతులు ఆందోళన చెందుతున్నారు. నారాయణపేట మండలంలోని జాజాపూర్, సింగారం, అప్పిరెడ్డి పల్లి, శేర్నపల్లి, శ్యాసన్ పల్లి, బోమ్మన్ పాడ్, తదితర గ్రామాల్లో రైతులు టామాట పంటను సాగు చేశారు. నెల క్రితం 25 కిలోల బాక్స్ కు రూ. 700 నుంచి రూ. 800 వరకు ఉండగా ఆదివారం నారాయణపేట హోల్ సెల్ మార్కెట్ లో 25 కిలోల బాక్స్ కు రూ 50 పలుకుతుండడంతో గిట్టుబాటు కాక గత్యంతరం లేక అమ్ముకోవల్సి వస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. కూలీ ధర, రవాణా ఖర్చులు రావడం లేదని రైతులు వాపోతున్నారు.

పేట మండలంతో పాటు దామరగిద్ద మండలం, కర్నాటక నుంచి భారీ సంఖ్యలో టమాటా బాక్స్ లు నారాయణపేటకు రావడంతో ధర పతనం అయిందని రైతులు అంటున్నారు. కొందరు రైతులు తక్కువ ధరకు అమ్మడం ఇష్టం లేక మరుసటి రోజు అమ్ముకోవచ్చని తమ టమాటా బాక్స్ లను అక్కడనే ఉంచి ఇంటికి తిరుగు ప్రయాణం అయ్యారు. ఇదిలా ఉండగా సింగారం గ్రామానికి చెందిన రైతు పెద్ద పెద్ద సైజు టమాటాలను మార్కెట్ కు తరలించి, చిన్న సైజ్ టామాటలను పశు వులకు ఫలహారంగా వేశాడు.

# అనుమతులు లేకుండా స్థానిక చెరువు నుండి మట్టి తరలింపు

**తక్షణ చర్యలు తీసుకుంటాం : తహసీల్దార్ బి. సుగుణ**



ఖిల్లా ఘనపురం, 01 ఫిబ్రవరి, (జనం సాక్షి): ఖిల్లా ఘనపురం మండల కేంద్రం లో ఆదివారం ఘనపురం చెరువు లో మట్టిని ఒ ప్రవేట్ ఇటుక బట్టి కి దాదాపు వంద పైగా ట్రాక్టర్స్ ద్వారా మట్టిని తరలించారు.

స్థానిక మండల తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ ముందు నుండే మట్టి ట్రాక్టర్స్ వెళ్తున్న పట్టించుకునే వారే లేరు ఎవరి కాను సైగలతో మట్టి చోరీ జరుగుతుంది అని స్థానిక గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు.

ఈ విషయమై మండల తహసీల్దార్ బి. సుగుణను వివరణ కోరగా మా నుండి ఎవ్వరికి కూడా ఎలాంటి మట్టి తరలింపు గురించి అనుమతులు ఇవ్వలేదని సోమవారం మట్టిని నిల్వ చేసిన ఇటుక బట్టి ప్రాంతాన్ని పరిలించి తాగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# నామినేషన్ల ఉపసంహరణ 3 వరకు

**మున్సిపల్ కమిషనర్ శ్రీరాములు**

మక్తల్ ఫిబ్రవరి 01 (జనంసాక్షి) నామినేషన్లు ఉపసంహరణ ఈనెల మూడవ తేదీ మద్యాహ్నం 3 గంటల వరకు ఉందని మక్తల్ మున్సిపల్ కమిషనర్ శ్రీరాములు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో భాగంగా నామినేషన్ల గడువు శుక్రవారం ముగియడంతో శనివారం అధికారులు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపాలిటీలోని 16 వార్డు లకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల నామినేషన్లను పరిశీలించినట్లు కమిషనర్ తెలిపారు. మున్సిపాలిటీ లో 16 వార్డులకు 131 మంది ఆయా పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు చేసుకోగా వారి దరఖాస్తులు పరిశీలించగా ఒక నామినేషన్ తిరస్కరించినట్లు తెలిపారు.

అభ్యర్థులు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఈ నెల 3వ తేదీ మద్యాహ్నం 3 గంటల వరకు ఉంటుందని అభ్యర్థులు గమనించగలరని కోరారు. పూర్తి చేసిన పోస్టల్ బ్యాలెట్ ధరఖాస్తులను మఖ్తల్ పురపాలక సంఘ కార్యాలయములో సమర్పించగలరని కోరారు.

# నేటి నుండి ఇంటర్ ప్రయోగశాల పరీక్షలు

**న్యాల్ కల్, హద్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాట్లను సిద్ధం చేసిన అధికారులు**



న్యాల్ కల్, ఫిబ్రవరి 01, (జనం సాక్షి) : 2025 - 26 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ ద్వితీయ సంవత్సర కళాశాల విద్యార్థులకు సైన్స్ ప్రయోగశాల (ప్రాక్టికల్) పరీక్షలు జరగనున్నట్లు న్యాల్ కల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ వెంకన్న, హద్నూర్ కళాశాల ప్రిన్సిపల్ సదాలక్ష్మిలు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 2 నుండి 8 వరకు, ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఆయా పరీక్షా కేంద్రాల్లో.. జీవ,రసాయన, భౌతిక శాస్త్రాలపై.. న్యాల్ కల్ కళాశాల, న్యాల్ కల్ ని సోషల్ వెల్ఫేర్ బాలురు (దిగ్వల్), మోడల్ స్కూల్, సోషల్ వెల్ఫేర్ (రాయికోడ్) విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు న్యాల్ కల్ లోని కళాశాలలో పరీక్షలు కొనసాగున్నాయి. హద్నూర్, ఝరాసంగం లకు చెందిన విద్యార్థులు హద్నూర్ కళాశాలలో పరీక్షలు వ్రాయనున్నారు. ఈ మేరకు న్యాల్ కల్ కళాశాలలో 194 గురు విద్యార్థులు పరీక్షలను వ్రాయునన్నట్లు ఇన్చార్జి ప్రిన్సిపల్ తెలిపారు. ఆయా కళాశాలల పరీక్షా కేంద్రాల్లో అధికారుల పర్యవేక్షణలో సైన్స్ ప్రయోగశాల పరీక్షలు జరగనున్నట్టు తెలిపారు. విద్యార్థులు ఉదయం 8:30 గంటల లోపే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.



# బాధిత కుటుంబానికి కౌన్సిలర్ ఆర్థికసాయం

**జడ్చర్ల, ఫిబ్రవరి 1, (జనంసాక్షి):** మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు శంకరయ్య పల్లి తండాకు చెందిన పి.ఎల్. సోమ్లా నాయక్ ఆదివారం మరణించడంతో విషయం తెలుసుకున్న కౌన్సిలర్ చైతన్య చౌహాన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మానవతా దృక్పథంతో స్పందించిన కౌన్సిలర్ అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం తన వంతుగా 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఈ నగదును ఎస్టీ సెల్ సెక్రెటరీ గోపాల్ నాయక్, కిషన్ నాయక్‌లు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ చైతన్య చౌహాన్ మాట్లాడుతూ సోమ్లా నాయక్ అకాల మరణం బాధాకరమని, వారి కుటుంబానికి ప్రభుత్వం తరపున, వ్యక్తిగతంగా అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నంగునూర్ మండల రైతులకు నీటి విడుదలపై తక్షణ చర్యలు తీసుకోవాలి

### - వంగ రాజేశ్వర్ రెడ్డి

**నంగునూర్, ఫిబ్రవరి 1 (జనం సాక్షి)**



సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలానికి ఇంకా రంగనాయక సాగర్ నుండి నీటి విడుదల జరగకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. సాగునీరు అందక పంటలు ఎండిపోతాయనే భయంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, నంగునూర్ మండలానికి రంగనాయక సాగర్ నుండి తక్షణమే కొంతమేర నీటిని విడుదల చేయాలని సంబంధిత అధికారులను కోరారు. అలాగే కాలువల్లో చెట్లు, పొదలు అధికంగా పెరిగి నీటి ప్రవాహానికి ఆటంకం కలిగిస్తున్నాయని తెలిపారు. గట్లమల్యాల, సిద్దన్నపేట తదితర 3-4 గ్రామాల్లో పేమెంట్లు రిలీజ్ అయినప్పటికీ పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి వెంటనే పనులు పూర్తి చేసి కాలువలను శుభ్రం చేసి నీటి సరఫరా సక్రమంగా జరిగేలా చూడాలని కోరారు. మిషనరీ లేదా ఇతర అవసరమైన వనరులు అవసరమైతే తాను సహాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. నంగునూర్ మండల రైతులకు తన పూర్తి మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని వంగ రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులు సానుకూలంగా స్పందించి, ఈ నెలాఖరులోగా రంగనాయక సాగర్ నుండి నంగునూర్ మండలానికి నీటిని విడుదల చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. రైతుల సమస్యపై వెంటనే స్పందించి హామీ ఇచ్చిన ఇరిగేషన్ అధికారులకు వంగ రాజేశ్వర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## కెసిఆర్‌పై సీట్ విచారణకు నిరసనగా సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**నంగునూరు, ఫిబ్రవరి 1 (జనం సాక్షి)**



నంగునూరు మండలం తిమ్మాయపల్లి గ్రామంలో గ్రామ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జంగిటి స్వామి ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై సిట్ నోటీసులు అక్రమ విచారణ చేయడం దుర్మార్గమని నిరసన తెలియజేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. కెసిఆర్ స్వరాష్ట్ర సాధకుడు , ప్రత్యేక రాష్ట్రం కోసం ఎన్నో అవమానాలను భరించి, ఉద్యమాన్ని ఊపిరిగా భావించి కష్టపడి తెలంగాణ తెచ్చిన నాయకున్ని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం సిట్ విచారణ పేరుతో అవమానపరచడం తెలంగాణ ఆత్మగౌరమని వంచించడమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్యాల నరసింహులు, మాజీ, ఎంపిటిసి కలకుంట్ల నరసింహులు , గ్రామ బిఆర్ఎస్ నాయకు లుగా పుట్ట నరసింహులు శ్రీకాంత్ యాదవ్, భాను, యాదగిరి, చేర్యాల శ్రీకాంత్, రాజు పలువురు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

### - బిఆర్ఎస్ ఏదుల మండల నాయకులు

**రేవల్లి, ఫిబ్రవరి 1 (జనంసాక్షి)** మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ( కెసిఆర్ ) కి సిట్ నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచి ఇబ్బందులకు గురిచేయడానికి నిరసనగా ఏదుల మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ నాయకులు దొడ్ల రాములు, అబ్దుల్ మహమూద్, కృపాకర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, బిచ్చి రెడ్డి, జమ్మి శేషయ్య మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్నా ఆరాచక పాలనను ఎద్దేవా చేశారు. గతంలో కెసిఆర్ చేసిన పనులు పెండింగ్లో పెట్టి కమిషన్ వచ్చె పనులపై ఎందుకు ఆసక్తి చూపుతున్నారని అన్నారు. అందులో భాగమే ఏదుల రిజర్వాయర్ నుండి డిండి ఎత్తిపోతల కోసం అన్యాయంగా నీళ్లు తీసుకుపోతున్నారు. రైతులకు యాసంగి పంటలకు యూరియా ఇవ్వకుండా రైతులకు ఇబ్బందులకు గురిచేస్తున్నారు. రైతు బందు, కల్యాణ లక్ష్మి, తులం బంగారం, మహిళలకు 2500/-, వృద్ధులు 4000/- పింఛన్ ఎగ్గొట్టి ఈ ప్రభుత్వం హామీలను గాలికి వదిలేసిందన్నారు. ఏదుల రిజర్వాయర్ 100% పూర్తి అయిన కూడా నీళ్లు నింపకుండా మళ్ళీ కొత్తగా గొల్లపల్లి - చీర్కపల్లి రిజర్వాయర్ కట్టాలని 1252 ఎకరాల రైతుల సాగుభూములను నాశనం చేయాలని చూస్తున్నారు. గొల్లపల్లి - రిజర్వాయర్ వనపర్తి కి వరప్రధాయిని అని అంటున్న వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఏదుల రిజర్వాయర్ నింపి నీళ్లు ఇచ్చే అవకాశం ఉన్న కూడా దానిని గాలికి వదిలేసి గొల్లపల్లి రిజర్వాయర్ కట్టి ఎవరిని ఉద్దరించాలని ప్రతిపాదన చేశారన్నారు. నీ గుత్తేదారి కోసమా లేకపోతే నీ గురువులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కోసమా ప్రజలకు చెప్పాలని ఎద్దేవా చేశారు. కెసిఆర్ పై ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు నమ్మరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జెట్టి కృష్ణ, సళేశ్వరం, ప్రేమ్ కుమార్, దండు అశోక్, స్వామి, మధు, బుక్క రాకేష్, దండు వెంకట్ స్వామి, రవి, పెద్దలు, రైతులు పాల్గొన్నారు.



## బస్తీ ప్రచారానికి భారీ స్పందన



**22, 6వ వార్డులల్లో మార్నింగ్ వాక్**

**ఇంటింటి ప్రచారం చేపట్టిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి**

**అశేషంగా తరలివచ్చిన జనవాహిని**

**మంగళ హారతులతో డప్పు వాయిద్యాలతో ఘనంగా స్వాగత సుమాంజలులు పలికిన స్థానికులు**



**వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 1 జనంసాక్షి** పుర ఎన్నికలను పురస్కరించుకుని, ఆదివారం వనపర్తి పట్టణంలోని 22వ వార్డు, 6వ వార్డుల్లో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, మార్నింగ్ వర్క్ చేపట్టి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి తమ వార్డు కు వచ్చిన ఎమ్మెల్యేకు ఆయా వార్డులలోని మహిళలు, పెద్దలు యువకులు డప్పు వాయిద్యాలతో, మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం నిర్వహించి 22 వార్డులో కాంగ్రెస్ పార్టీ తరఫున కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీలో ఉన్న చీర్ల సత్యం , 6 వ వార్డు లోనూ హస్తం గుర్తుపై తమ విలువైన ఓటును వేసి అఖండ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని, ఓటర్లను అభ్యర్థించారు. 10 సంవత్సరాల బిఆరెస్ పాలనలో ,వనపర్తి పట్టణం పూర్తిగా నిర్వీర్యం అయిపోయిందన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వ ఆలయంలో పట్టణంలోని ప్రతి వార్డు అభివృద్ధి చెందుతుందని పట్టణంలో ఇప్పటికే 100 కోట్ల పనులు చేపట్టి ప్రతి గల్లీలో సిసి రోడ్ల నిర్మాణం మురుగు కాలువల నిర్మాణం చేపట్టేమన్నారు. ప్రతి వార్డులో కమ్యూనిటీ హాల్స్ ప్రత్యేక వీధి దీపాలు ఏర్పాటు చేపట్టినట్లు పేర్కొన్నారు.
ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు, సన్న బియ్యం ఉచిత విద్యుత్, ఆర్టీసీ బస్సులు మహిళలకు చిత్త ప్రయాణం, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, మహిళా సమైక్య భవనాల నిర్మాణం, మహిళల ఆర్థిక సోవాలమ్మ కోసం క్యాంటీన్లో ఏర్పాటు, కుట్టు మిషన్ల పంపిణీ, మహిళను గౌరవించుకునే విధంగా ఇందిరమ్మ చీరల పంపిణీ లాంటి అనేక సంక్షేమ పథకాలను చేపట్టి నిరుపేదలకు ఇందిరమ్మ రాజ్యం వెన్ను దన్నుగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్దలు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కేసీఆర్‌పై కక్ష సాధింపు

దహనం చేయడం జరిగింది. ముంద్రాయి గ్రామంలో మాజీ ఎంపీపీ జప శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో, పాలమాక్నుల గ్రామంలో మ్జజీ జడ్పీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య ఆధ్వర్యంలో, మైసంపల్లి గ్రామంలో సర్పంచ్ సోమిరెడ్డి నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలుపడం జరిగింది. అనంతరం మాజీ జాప శ్రీకాంత్ రెడ్డి, రాగుల సారయ్య మాట్లాడారు. ః

**బిఆర్ఎస్ కార్యకర్తల నిరసనలు**



చిలప్ చేడ్, 01ఫిబ్రవరి జనంసాక్షి : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కే చెంద్రశేఖర్ రావ్ కు సీట్ నోటీసులు ఇవ్వడంపై బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు ధర్నాలు నిర్వహించారు. చిలప్ చేడ్ మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ తీరుపై మండిపడుతూ సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయుటకు ప్రయత్నించగా వారిని పోలీసులు నివారించి అరెస్టులు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు అశోక్ రెడ్డి మాట్లాడారు. పార్టీ ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ మాట్లాడుతూ అధికార పార్టీ తమ చేతకానితనంతో గ్రామపంచాయతీ ఎన్నికల్లో కేవలం 46 శాతానికి పరిమితమైందని రేపు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లోను అదే జరుగుతుందని భయపడి ఆలోచనలహితంగా కేసీఆర్ ను అభాసుపాలు చేస్తుందని కెసిఆర్ అంటే ఒక నాయకుడు కాదు సమూహ శక్తి అనే విషయం ఈ ప్రభుత్వానికి తెలిసివచ్చేలా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అశోక్ రెడ్డి, ఉపాధ్యక్షులు లక్ష్మణ్, వీరస్వామి, సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, దుర్గారెడ్డి, మాణిక్ రెడ్డి, ఎం సి విట్టల్, సయ్యద్ హుస్సేన్, షఫీ, కిషన్ రెడ్డి, నరసింహారెడ్డి, అంకం యాదగిరి, సికింద్రాబాద్ పోచయ్య, సర్పంచులు జుల అనిల్, తాళ్ల రాములు, కున్యా,దరియా, నాయకులు పాండు, మధుసూదన్, సుధాకర్, బిక్షపతి నాయక్, హనుమంతు, పార్టీ యువ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**చారకొండ మండల కేంద్రంలో బిఆర్ఎస్ శ్రేణుల నిరసన**

చారకొండ,జనవరి 1(జనంసాక్షి): తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త,తొలి సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు దుర్మార్గంగా సిట్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం



దగ్గర మెయిన్ రోడ్డు పై బీఆర్ఎస్ నాయకులు నిరసన చెపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ 14 ఏండ్లు అలుపెరుగని పోరాటం చేసి 12రోజులు అమరణ నిరాహార దీక్ష చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన త్యాగశీలి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో వ్యవసాయ రంగంతోపాటు అన్ని రంగాలను అభివృద్ధి చేసి దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. అలాంటి నాయకుడిపై కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గ ంగా సిట్ నోటీసులు ఇవ్వడం హేయమైన చర్య అని,రాబోయే కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధిచెప్పడం ఖాయమన్నారు. శాంతిగూడెం సర్పంచ్ తన్నీరు రామకృష్ణ,జగపతి, కొండల్,రాంలాల్ సలీం,రమేష్,బొడ్డు శ్రీశైలం,సవారీ శ్రీను,చండీశ్వర్, మహేష్ మల్లయ్య,సత్యం, సిరాజ్, వెంకటయ్య, పర్వతాలు, వెంకటేష్, ఈదమయ్య, శివ,నాగరాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ సమాజానికే అవమానం**

**– మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు కొత్త రవీందర్ రావు**



ఉప్పునుంతల జనంసాక్షి : తెలంగాణ జాతిపిత అయినా మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సిట్ విచారణ పేరుతో కావాలని ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తుందని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త రవీందర్ రావు అన్నారు మండల కేంద్రమైన పోచమ్మ చౌరస్తాలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కట్ట గోపాల్ రెడ్డి లతీపూర్ సర్పంచి మున్యా నాయక్ ఉపసర్పంచ్లు మొల్గర రమేష్ లతీపూర్ సైదులు మరిపల్లి కొండలు సీనియర్ నాయకులు కొట్టే శీను ఉప్పునుంతల గ్రామ అధ్యక్షుడు శీను ఎండి కాజా సుధాకర్. చిన్నా జంగయ్య. బింగి పర్వాతాలు పాల్గొన్నారు.

**రేవల్లి మండల కేంద్రంలో ధర్నా**



రేవల్లి, ఫిబ్రవరి 1 జనంసాక్షి

ఫోన్ ట్యాపింగ్ కేసులో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు సిట్ అధికారులు నోటీసులు ఇచ్చి, విచారణ పేరుతో విసిగించడాన్ని నిరసిస్తూ రేవల్లి మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలోగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు శివరాం రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ ఖాజా, గ్రామ ఉపసర్పంచ్ సుధాకర్ రెడ్డి, వార్డు మెంబర్లు రాము, శాంతయ్య, మాసయ్య, భాస్కర్ రెడ్డి, బీరం కృష్ణారెడ్డి, బాలస్వామి, మల్లేష్, మధు, శివ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

**ధర్నా చేపట్టిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**

జనంసాక్షి ఫిబ్రవరి 1 నర్సాపూర్

నర్సాపూర్ మండలంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సీట్ పేరుతో విచారణకు పిలవడంపై ఎమ్మెల్యే సునీత



లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సింగయ్యపల్లి గోపి, నర్సాపూర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు భోగ శేఖర్, మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, సత్యం గౌడ్, మాజీ కో ఆప్షన్ నెంబర్ మన్సూర్, గొర్రె వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కట్ట మైసమ్మ గుడి నిర్మాణంలో పులిమామిడి రాజు**



సదాశివపేట ఫిబ్రవరి 1 (జనం సాక్షి)

పట్టణంలోని ఊబ చెరువు (మినీ ట్యాంక్ బండ్) వద్ద గల కట్ట మెసమ్మ దేవాలయం పునర్నిర్మాణ కార్యక్రమం లో భాగంగా ఆదివారం ఉదయం మాఘ పూర్ణిమను పురస్కరించుకొని నూతన గడప పూజా కార్యక్రమాని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులి మామిడి రాజు ముఖ్య అతిథిగా పాల్గొని పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథం, నల్ల శంకర్, సుధాకర్, చాపల హన్మంతు, బంటు రవి, రఘు, మరియు ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

**వెల్దుర్తిలో బిఆర్ఎస్ నాయకుల ధర్నా**



వెల్దుర్తి ఫిబ్రవరి 1 జనం సాక్షి

మాజీ సీఎం కేసీఆర్ కు సిట్ నోటీసులను నిరసిస్తూ వెల్దుర్తి స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద స్థానిక టిఆర్ఎస్ నాయకులకు, పోలీసులకు మధ్య వాగ్వాదం నడుమ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ ఎంపీపీలు తదితర బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాబుల్ రెడ్డి ఆధ్వర్యంలో**

తూప్రాన్ ఫిబ్రవరి 1( జనం సాక్షి):

ఫోన్ టాపింగ్ కేసులో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి టిఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర రావు కు ప్రత్యేక దర్యాప్తు బృందం ( షీట్) నోటీసులు జారీ చేసిన ఘటనపై





మండల బిఆర్ఎస్ శ్రేణులు ఆ ఆందోళన చేపట్టి కాంగ్రెస్ దిష్టిబొమ్మను దహనం చేశారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాబుల్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని గ్రామాలలో ధర్నాలు నిర్వహించి ర్యాలీగా బయలుదేరి మండల కేంద్రమైన తూప్రాన్ లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ర్యాలీగా బయలుదేరి కేసీఆర్ ఫామ్ హౌస్ నుండి కేసీఆర్ నివాసం ఉంటున్న నందిని హిల్స్ కు వెళ్లారు. షీట్ నోటీసులను వ్యతిరేకిస్తూ తూప్రాన్ మండల కేంద్రంలో ఆదివారం బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు నిరసన వ్యక్తం చేస్తూ ఆందోళన దిగారు. కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ గౌడ్,, కృష్ణారెడ్డి, మల్లారెడ్డి, నరసింహారెడ్డి బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ నేతల నిరసన**



హత్నూర, ఫిబ్రవరి 1 (జనం సాక్షి)

సిట్ నోటీసులను వ్యతిరేకిస్తూ మండలంలోని బోర్పట్ల, చింతల్ చెరువు,హత్నూర,నాగారం,దౌల్తాబాద్,బ్రాహ్మణ గూడ,వడ్డేపల్లి తదితర గ్రామాల్లో ఆదివారం బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు నిరసన వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు. ప్రధాన రహదారులపై బైఠాయించి ధర్నా,రస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండలాద్యక్షుడు రామచంద్రారెడ్డి,ఎల్లయ్య,నవీన్ గౌడ్, శోభ రాణి,కృష్ణ గౌడ్,నరేందర్,పండుగ రవి,అజ్మత్, శ్రీకాంత్,సురేష్ గౌడ్,మెరాజ్,అనంత రామ్ రెడ్డి,మల్లేశం, కొప్పు పవన్ కళ్యాణ్,సిద్దుల ప్రభాకర్,అంబటి అర్జున్, రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ నేతల ఆందోళన**

వెల్దండ ఫిబ్రవరి 01 (జనంసాక్షి) :

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బారాస అధినేత కెసిఆర్ కు సిట్ నోటీసులు జారీ చేయడం పట్ల వెల్దండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు హైదరాబాద్– శ్రీశైలం జాతీయ రహదారిపై వెల్దండ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సింగల్ విండో మాజీ చైర్మన్ జూపల్లి భాస్కరరావు, మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్ లు మాట్లాడారు. మాజీ ఎంపీపీ పుట్టా రాంరెడ్డి, నాగులు నాయక్, కానుగుల జోగయ్య, మాజీ ఎంపీటీసీ లింగం, మాజీ సర్పంచ్ శేఖర్, మాజీ ఎంపిటిసి హనుమంత్ నాయక్, బీఆర్ఎస్వి మండల యూత్ ప్రెసిడెంట్ జంగిలి యాదగిరి, వార్డు సభ్యులు సిర్సనగండ్ల శేఖర్, జంగిలి సునీత ఆనంద్, జంగిలి ప్రసాద్, మంగళగిరి సత్యం, మండల ఉపసర్పంచుల మాజీ అధ్యక్షుడు రాజు నాయక్, యువ నాయకులు పోలే అశోక్, ప్రవీణ్, గోరటి దశరథం తదితరులు పాల్గొన్నారు.





# 3న గోమారం పెద్దగొట్టిముక్ల గ్రామాలకు హంపి పిఠాధిపతి రాక


విద్యారణ్య భారతి స్వామీజీ

శివ్వంపేట ఫిబ్రవరి 1 జనంసాక్షి: సనాతన ధర్మ పరిరక్షణ, హైందవ సంస్కృతి పరిరక్షణ కోసం పూజ్యశ్రీ హంపి ఫిఠాధిపతి శ్రీ విద్యారణ్య భారతీ స్వామీజీ వారు ఈ నెల 3న ఉదయం 8 గంటలకు మండల పరిధిలోని గోమారం, అతర్వాత పెద్దగొట్టిముక్ల గ్రామాల్లో పర్యటించనున్నట్లు ప్రముఖ వేద పండితులు శాస్త్రుల అయోధ్య రామశర్మ, శాస్త్రుల చండిక శర్మ లు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హంపి పీఠాధిపతి పర్యటనకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. హంపి పీఠాధిపతి శ్రీ విద్యారణ్య భారతి స్వామీజీ మొదటగా గోమారం గ్రామంలోని పురాతన శివాలయంలో స్వామి వారి చేతుల మీదుగా మహా దేవుడికి శతరుద్రాభిషేకం నిర్వహిస్తారు, ఆ తదుపరి స్వామి వారి పాద పూజ ముగిసిన తర్వాత పెద్దగొట్టిముక్లలోని ప్రాచీన ఉమా సంగమేశ్వర స్వామి దేవాలయానికి చేరుకొని అక్కడ స్వామి వారికి పంచామృతాలతో విశేష అభిషేకం చేపడతారు. పాదపూజ ముగిసిన తర్వాత భక్తులకు స్వామి వారి అనుగ్రహ భాషణం ఉంటుందన్నారు. కాబట్టి సమస్త భక్తులు విరివిగా ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందగలరని వేద పండితులు శాస్త్రుల అయోధ్య రామశర్మ విజ్ఞప్తి చేశారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## - సర్పంచ్ రామ్ చందర్ నాయక్

మహమ్మదాబాద్,ఫిబ్రవరి 1 జనంసాక్షి :
ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ మల్లేష్ రాథోడ్ సర్పంచ్ రామ్ చందర్ నాయక్ అన్నారు. ఆదివారం నాడు మహమ్మదాబాద్ మండల పరిధిలోని ఆముదలగడ్డ తండా గ్రామపంచాయతీలోని పేద ప్రజలకు అందుబాటులో ఉండేందుకు శ్రీహర్ష హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాల కార్యక్రమము నిర్వహించారు. ఈసందర్భ ంగా ఆముదాలగడ్డ తండా సర్పంచ్ రామచందర్ నాయక్ డాక్టరు మల్లేష్ రాథోడ్ మాట్లాడుతూ..గిరిజన తండా ప్రజలకు ఎవరికైనా మోకాల నొప్పులు, కీళ్ల నొప్పులు,ఒళ్ళు నొప్పులు,థైరాడు కంటిచూపు,అలాంటి సమస్యలు ఉన్నవారికి సుమారు 80,మంది ప్రజలకు పరీక్ష చేశారు.ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి చికిత్సచేశామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ పూర్ణ చంద్ర యాదవ్,సర్పంచ్ రామచందర్,మాజీ సర్పంచ్ రమేష్,రవి నాయక్,కే పాండు,వాడిత్య రమేష్, లాలు,హనుమే నాయ్యక్,అంజేనాయక్ తండావాసులు పాల్గొన్నారు.



# పుర విధుల్లో అఖండ జ్యోతి,పల్లకి సేవ ఊరేగింపు



నారాయణపేట ఫిబ్రవరి1(జనం సాక్షి): నారాయణపేట పట్టణంలో ఆదివారం శివాలయంలో శివ మహా పడిపూజ అత్యంత ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా పుర వీధుల గుండా అఖండ జ్యోతి, పల్లకి సేవ ఊరేగింపు నిర్వహించారు. ద్వాదశ జ్యోతి ర్లింగాల మహా పూజ అధ్యంతం అత్యంత భక్తి శ్రద్ధలతో కన్నుల పండుగ కొనసాగింది.గురు స్వాముల ఆధ్వర్యంలో 12 జ్యోతిర్లింగా లు ఏర్పాటు చేసి వివిధ రకాల పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించి శివుడి విగ్రహానికి అభిషే కాలు, బిల్వార్చన మహా మంగళ హారతి తదితర పూజలు ఘనంగా నిర్వహిం చారు. ఉదయం గ్రామ పురవీధుల గుండా నిర్వహిం చిన కలశం ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఈశ్వర్ మందిర్ లో కొనసాగి న ద్వాదశ జ్యోతిర్లింగాల మహా శివపూ జలో శివుడి విగ్రహానికి అభిషేకాలు మహా మంగళ హారతి, బిల్వార్చన నిర్వహిం చారు. శివ స్వాముల ద్వాదశ జ్యోతిర్లింగాల పూజ మహా పూజో త్సవం కన్నుల పండుగగా కొనసాగింది. గురుస్వాములు ,శివ స్వాముల ఆధ్వర్యంలో పాడి న భక్తి గీతాలు భక్తులను మంత్ర ముగ్ధులను చేశాయి. శివనామస్మరణతో మార్మోగింది. మహా పూజ పురస్కరించుకొని శివ స్వాములతో పాటు భక్తులకు అన్నదాన కార్యక్రమం కొనసాగుతూ వస్తుంది సాయంత్రం ఏడు గంటలకు ఈశ్వర్ మందిర్ లో నందికోల సేవ ఎంతో అత్యంత వైభవం గా నిర్వహించారు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పుట్టు చీర కార్యక్రమంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 1 జనంసాక్షి వనపర్తి పట్టణం అర్‌జి గార్డెన్స్‌లో వనపర్తి మండలం చందాపూర్ గ్రామానికి చెందిన సర్పంచ్ బర్ల నిర్మల, మహేందర్ యాదవ్, కుమారుడు, కుమార్తె పుట్టు చీర, పుట్టు పంచ కార్యక్రమానికి హాజరై మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, చిన్నారులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. మాజీ మంత్రి వెంట కురుమూర్తి యాదవ్, వనపర్తి మండల పార్టీ అధ్యక్షులు కేమాణిక్యం, ఉస్మాన్, వెంకట్రావు, చిట్యాల రాము, ఉప సర్పంచ్ నరేందర్, శ్యామ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

## - జిల్లా ఎస్పీవినీత్



నారాయణపేట జిల్లా బ్యూరో ఫిబ్రవరి 1(జనం సాక్షి): శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ ఈ నెల 28 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావే శాలు, ఊరేగింపులు, ధర్నా లు, ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వ హించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూ హం చేయడం పూర్తిగా నిషేధ మని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసర మైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతా యని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించిన ట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతా రని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధనలు తప్పని సరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పి తెలిపారు.



# న్యాయవాది కుటుంబ సభ్యులను పరామర్శించిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 1 జనంసాక్షి వనపర్తి పట్టణం 28 వార్డులో ప్రముఖ న్యాయవాది మురళీధర్ రెడ్డి మరణించిన విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం పరిచారు. భగవంతుడు కుటుంబ సభ్యులకు శాంతి కలిగించాలని, మనోధైర్యాన్ని ఇవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు కోట్ల రవి, వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

**రాజు ఉమాదేవి కూతురు ఆశ్రిత డోలారోహణలో చిన్నారెడ్డి**

వనపర్తి పట్టణం 22 వార్డులో రాజు ఉమాదేవి కూతురు ఆశ్రిత డోలారోహణ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.



# మల్కాపూర్‌లో 386వ సత్యభారత్





తూప్రాన్ ఫిబ్రవరి 1 (జనం సాక్షి): తూప్రాన్ మండలం మల్కాపూర్ గ్రామంలో 386వ వారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని గ్రామంలోని 6వ వార్డులోని మల్లన్న గుడి వద్ద చేపట్టినట్లు సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ తెలిపారు. చెత్తాచెదారంతోపాటు పిచ్చి మొక్కలు, ప్లాస్టిక్ ను ఏరివేసి చీపురులతో శుభ్రపరిచారు. ప్రతి ఆదివారం గ్రామంలో స్వచ్ఛ భారత్‌లో భాగంగా రెండు గంటలపాటు శ్రమదానం చేస్తున్నట్లు సర్పంచ్ పంజాల ఆంజనేయులు గౌడ్ పేర్కొన్నారు. శివరాత్రి పర్వ దినం సమీపిస్తున్నందున ఆలయ పరిసరాలను శు భ్రపరిచి ,ఉత్స వాలకు ఆలయాన్ని ముస్తాబ్ చేస్తున్నట్లు సర్పంచ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, వార్డు సభ్యులు, బయ్యారం సరిత పరమేష్ , మన్నె తిరుపతి, అంగన్వాడి టీచర్లు స్వర్ణలత, ఆశ వర్కర్ ఇందిరా, ఫీల్డ్ అసిస్టెంట్ కనకరాజు,మేకిన్ యువత, యాదవ సంఘం నాయకులు,పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిజెపి మున్సిపల్ అభ్యర్థుల జాబితా విడుదల



మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 1 (జనం సాక్షి): జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాల యంలో మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు వాలుదాస్ రాధా మల్లేష్ గౌడ్, మెదక్ మున్సిపల్ ఎన్నికల ప్రబారి సంగమేశ్వర్ ఆధ్వర్యంలో మెదక్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బిజెపి అభ్యర్థుల మొదటి లిస్టు విడుదల చేశారు. ఇట్టి బీఫాం లిస్టు మున్సి పల్ కమిషనర్‌కు అందజేశారు. కార్యక్రమం లో మెదక్ జిల్లా బిజెపి ప్రధాన కార్య దర్శి ఈర్ల రంజిత్ రెడ్డి, మెదక్ మున్సిపల్ ఎన్నికల కన్వీనర్ఎం ఎల్ఎన్ రెడ్డి పాల్గొన్నారు.

## మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థుల రెండో జాబితా

మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 1 (జనం సాక్షి): మెదక్ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు రెండో జాబితాలో 9 వార్డు లకు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఖరారు చేసినట్టు మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి, మాజీ ఎమ్మెల్సీ ఫారూక్ హుసేన్ తెలిపారు. ఆదివారం ఆయన అభ్యర్థుల జాబితాను వెల్లడించారు.

**అభ్యర్థుల వివరాలు...**

1) 6 వార్డులో ... జీవన్ రావు (అడ్వకేట్)
2) 13 వార్డులో...చేదల్ సంధ్య నవీన్ కుమార్, 3) 14 వార్డ్ లో... జక్కుల రమాదేవి లక్ష్మణ్, 4) 16 వార్డ్ లో... ఆవారి రాజశేఖర్, 5) 17 వార్డ్ లో....బట్టి లలిత జగపతి, 6) 22 వార్డ్ లో... గౌస్ ఖురేషి
7) 24 వార్డ్ లో... అంకం చంద్రకళ రవి
8) 27 వార్డ్ లో... పల్లె. రాణి బాలరాజ్
9) 30 వార్డులో... లింగమయ్యోల. కిరణ్

## కేంద్ర బడ్జెట్ ప్రజా వ్యతిరేకమైంది : సిపిఎం



సంగారెడ్డి టౌన్ ఫిబ్రవరి 1 (జనం సాక్షి) పార్లమెంటులో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ 9వ సారి ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ పూర్తిగా ప్రజా వ్యతిరేకమైందని ఆదివారం ఒక ప్రకటనలో సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ 9వ సారి ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ పూర్తిగా ప్రజా వ్యతిరేకమైందని అన్నారు. ఇది కార్పొరేట్ కంపెనీలకు వరాలు, పెదలపై వేసేదిగా ఉన్నదని విమర్శించారు. మొత్తం బడ్జెట్ 53,47,315కోట్లలో 28,16,922 కోట్లు మాత్రమే ఆదాయం ఉన్నదని, 16,95,768 కోట్లు అప్పులు ఉన్నాయన్నారు. వీటిని పేద మధ్య తరగతి పై భారలు వేస్తారని అన్నారు.రాష్ట్రానికి, జిల్లాకు నిధులు కేటాయిం చకుండా మొండి చేయి చూపిందని, కేంద్రం నిధులు కేటాయిం చేటట్లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గొప్పలు చెప్పుకుంటున్న మోడీ ప్రభుత్వం యువత, రైతులను విస్మరిం చినదని అన్నారు.ఆర్థిక అసమానతలు తగ్గించటానికి బడ్జెట్ లో నిధులు కేటాయింపు లేదన్నారు.

## కేంద్ర బడ్జెట్ పూర్తిగా ప్రజా వ్యతిరేకమైంది : సిపిఎం



సదాశివపేట ఫిబ్రవరి 1(జనం సాక్షి) ఆదివారం పార్లమెంటులో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ 9వ సారి ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ పూర్తిగా ప్రజా వ్యతిరేకమైందని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి.ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ... నేడు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ 9వ సారి ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ పూర్తిగా ప్రజా వ్యతిరేకమైందని అన్నారు. ఇది కార్పొరేట్ కంపెనీలకు వరాలు, పెదలపై వేసేదిగా ఉన్నదని విమర్శించారు. మొత్తం బడ్జెట్ రూ. 53,47,315కోట్ల లో 28,16,922 కోట్లు మాత్రమే ఆదాయం ఉన్నదని, రూ.16,95,768 కోట్లు అప్పులు ఉన్నాయన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

వెల్దండ ఫిబ్రవరి 01 (జనంసాక్షి) : మండల పరిధిలోని పోతేపల్లి గ్రామానికి చెందిన వావిళ్ళ వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ వావిళ్ళ సంజీవ కుమార్ యాదవ్ పరామర్శించి తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజే శారు. అదేవిధంగా అల్లం తోట బావి తండా పరిధిలోని కళ్యాణవాగు తండాకు చెందిన రాత్లావత్ కుబ్యానాయక్ అనారోగ్యంతో ఆదివారం మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న అల్లం తోటబావి గ్రామ సర్పంచ్ రోజా అరుణ్ నాయక్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విజయ్, శివప్రసాద్, చంద్రశేఖర్, శంకర్, నర్సింగ్, ఉమాపతి, సుధీర్, శంకర్, తరుణ్, మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.





## భ్రమరాంబ మల్లికార్జున దర్శనం చేసుకున్న సుహాసిని రెడ్డి

శివ్వంపేట ఫిబ్రవరి 1 జనంసాక్షి: ద్వాదశ జ్యోతిర్లింగాలలో ప్రముఖమైనది శ్రీశైల భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారిని ఆదివారం మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి, పార్టీ నాయకులతో కలిసి ఆమె స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె దేవాలయంలో స్వామివారికి అర్చన అభిషేకం నిర్వహించారు. అనంతరం సుహాసిని రెడ్డి మాట్లాడుతూ జిల్లా ప్రజలందరూ ఆయురారో గ్యాలతో సుఖ సంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని మొక్కుకోవడం జరిగిందన్నారు. ఈ పూజలో పాల్గొన్న వారిలో జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారి గంగాధర్, మండల అధ్యక్షుడు కొడకంచి సుదర్శన్ గౌడ్, మాజీ ఎంపీపీ సావిత్రి రెడ్డి, సిఎస్ఆర్ యువసేన నాయకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం మరొక కీలక నిర్ణయం

### - జిల్లా కలెక్టర్ సంతోష్

**గద్వాల నడిగడ్డ,ఫిబ్రవరి 1 (జనం సాక్షి)**

దివ్యాంగుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం మరొక కీలక నిర్ణయం తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు మహిళా,శిశు, దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా +.రా.వీం.చీశీ.1, తేదీ: 17-01-2026 న ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ ఉత్తర్వుల ప్రకారం, దివ్యాంగులైన ఇద్దరి మధ్య జరిగే వివాహాలకు రెండు లక్షల రూపాయల నగదు సహాయం భార్య పేరులో మంజూరు చేయబడుతుందని, ఈ ఉత్తర్వులు జారీ అయిన తేదీ 17-01-2026 నుండి వివాహము చేసుకున్న వారికి వర్తిస్తాయని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అర్హులైన దంపతులు తప్పనిసరిగా www.epass.telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ దరఖాస్తు పూర్తిచేసిన అనంతరం, సంబంధిత సమగ్ర శిశు అభివృద్ధి అధికారి కార్యాల యంలో దరఖాస్తు ఫారాన్ని అవసరమైన ధృవపత్రాలతో సమర్పించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ సంతోష్ తెలిపారు.

## జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ : జిల్లా ఎస్పీ



వనపర్తి బ్యూరో పిబ్రవరి 1జనంసాక్షి జిల్లాలో శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయడం, ప్రజా వాతావరణం ప్రశాంతంగా కొనసాగడం, అనవసర గుమికూడింపులు నివారించడం లక్ష్యంగా పిబ్రవరి 01 నుంచి పిబ్రవరి 28 వరకు 30 పోలీస్ యాక్ట్-1861 నిబంధనలు అమల్లో ఉంటాయని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నిబంధనలు ప్రజల భద్రత కోసం పెట్టబడ్డాయి.అందరూ తప్పనిసరిగా పాటించాలని హెచ్చరించారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన సామాజిక బాధ్యత : జిల్లా ఎస్పి

ఆపరేషన్ స్మైల్‌ను విజయవంతంగా నిర్వహించిన బృందాన్ని అభినందించిన ఎస్పీ పిల్లల బాల్యం బడులకు అంకితం కావాలని, బాలలు కార్మికులుగా మారకుండా విద్యాబాటలో నడవాలన్నదే ఈ కార్యక్రమ లక్ష్యమని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, తెలిపారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే ప్రధాన లక్ష్యంగా 01.01.2026 నుండి 31.01.2026 వరకు వనపర్తి జిల్లా వ్యాప్తంగా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో చేపట్టిన ప్రత్యేక కార్యక్రమమే “ఆపరేషన్ స్మైల్ అని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సంవత్సరం ఆపరేషన్ స్మైల్ లో భాగంగా బాల కార్మికులను పనిలో పెట్టుకున్న యజమానులపై 20 కేసులు నమోదు చేసి, 55 మంది బాలలు, 02 మంది బాలికలు, మొత్తం 58 మంది బాల కార్మికులను రక్షించి విముక్తి కల్పించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన పోలీస్ శాఖతో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బందిని, హృదయపూర్వకంగా అభినందించారు.



## ఆపద్బాంధవుడు .. కొమ్మగొని నాగరాజు గౌడ్

ఊర్కొండ ఫిబ్రవరి 1 (జనంసాక్షి)
ఎవరికి ఏ ఆపద వచ్చినా పేదలకు సేవ చేయడం నా లక్ష్యం అని బిఆర్ఎస్ మండల నాయకులు కొమ్మగోని నాగరాజు గౌడ్ అన్నారు. నాగర్ కర్నూలు జిల్లా ఊర్కొండ మండలం ఇప్పపహాడ్ గ్రామానికి చెందిన కానుగుల సరస్వతి మూడు రోజుల క్రితం వాహన ప్రమాదంతో మృతి చెంంద్రడం జరిగింది, ఈ విషయాన్ని తెలుసుకున్న టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కాంటెస్ట్ సర్పంచ్ నాగరాజ్ గౌడ్ తక్షణ సహాయం 5000/- రుపాయలు వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుబ్బ భాగ్యారాణి శివ ,వార్డు సభ్యులు దుబ్బ పుష్ప శేఖర్, అల్లరి శేఖర్, నాయకులు చెన్నయ్య గౌడ, దుబ్బ బాలస్వామి ,రవితేజ ,మహేష్, మాదారం శ్రీశైలం ,కుంభగోని శ్రీశైలం, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్పంచ్ కొండల్ యాదవ్ జన్మదిన వేడుకలు

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు – జైపాల్ యాదవ్**



వెల్దండ ఫిబ్రవరి 01 (జనంసాక్షి) : నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండలంలోని పోతేపల్లి గ్రామ సర్పంచ్ కొండల్ యాదవ్ జన్మదిన వేడుకలు వెల్దండ మండలంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు గుర్కా జైపాల్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి శాలువాతో కొండలను సత్కరించారు. చిన్న వయసులోనే రాజకీయంలోకి అడుగుపెట్టి ముందు ముందు రాబోయే రోజుల్లో ఎన్నో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు,మాజీ వైస్ ఎంపీపీ కొమ్మగోని వెంకటయ్య గౌడ్,చెర్కూరు సర్పంచ్ శ్రీనివాసులు, బర్కత్ పల్లి ఉప సర్పంచ్ నరసింహ, మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, మాజీ ఎంపీటీసీ భీమయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి లింగం, మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య, సీనియర్ నాయకులు పుట్టా రాంరెడ్డి, గిరిజన సీనియర్ నాయకులు నాగులు నాయక్,వెల్దండ 12 వ వార్డు మెంబర్ సిర్సనగండ్ల శేఖర్, మాజీ వార్డు మెంబర్ జాంగిలి ప్రసాద్, యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి,శివ యాదవ్, పిల్లి శ్రీను, కట్ట అనిల్, వెంకటేష్, భాస్కర్, జంగిలి ప్రవీణ్, ఈదులపల్లి జగన్, జోగు రవికుమార్, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో స్వామీజీ పూజలు

**మల్దకల్ ఫిబ్రవరి 1(జనంసాక్షి)**
అనంతపురం జిల్లాకు చెందిన శ్రీ శృంగేరి విరుపాక్షి మఠం శ్రీనరసింహ భారతి స్వామీజీకి ఆదివారం ఘన స్వాగతం పలికారు.శ్రీ తిమ్మప్పస్వామి క్షేత్రాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, అర్చకులు రమేష్ ఆచారి,రవి చారి,స్వామీజీకి పూర్ణకుంభ స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించారు.అనంతరం స్వామీజీ భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ మల్దకల్ శ్రీ తిమ్మప్పస్వామి క్షేత్రం భవిష్యత్తులో ఇంకా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అనంతరం స్వామీజీ ఆశీస్సులు అందుకున్నారు. కార్యక్రమంలో శేషదాసుల వంశిస్థులు దీరేంద్రదాస్, సీనియర్ మాజీ కౌన్సిలర్ బింసెన్ రావు,చంద్రశేఖర రావు,బాబురావు, మాజీ సర్పంచ్ కొంకతి నరేందర్, రంగనాథ్,రాముడు,భక్తులు పాల్గొన్నారు.



## సాహసి సౌమ్య ఆశయాలను కొనసాగించాలి కళావతమ్మ



వనపర్తి బ్యూరో ఫిబ్రవరి1జనంసాక్షి
డ్రగ్స్ మాఫియాను వేటాడి పట్టుకునే ప్రయత్నంలో, ప్రాణాలు కోల్పోయిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సాహసి సౌమ్య, ఆశయాలను కొనసాగించాలని, భారత జాతీయ మహిళా సమాఖ్య వనపర్తి జిల్లా అధ్యక్షురాలు మాజీ సర్పంచ్ కళావతమ్మ డిమాండ్ చేశారు.
ఆదివారం వనపర్తి అంబేద్కర్ చౌక్ లో డ్రగ్స్ మాఫియా దాడిలో గాయపడి నిమ్స్ ఆస్పత్రిలో వైద్యం పొందుతూ, మరణించిన సౌమ్య చిత్రపటానికి భారత జాతీయ మహిళా సమాఖ్య వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు.డ్రగ్స్ మాఫియా దిష్టిబొమ్మను దానం చేసి నిరసన తెలిపారు. సౌమ్య అమర్ హై, సౌమ్య ఆశయాలను సాధిస్తామని నినాదాలు చేశారు.డ్రగ్స్ మాఫియాను పూర్తిగా అరికట్టి సౌమ్య ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రాణాలను బలిగొన్న వారికి ఉరిశిక్ష విధించాలని డిమాండ్ చేశారు.
సాహసంలో సౌమ్యను యువతులు బాలికలు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. పట్టణ కన్వీనర్ జయమ్మ, కో కన్వీనర్ శిరీష, జ్యోతి, వెంకటమ్మ, సుప్రియ, బాలమణి ,గాయత్రి, అలివేల సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వంశి తదితరులు పాల్గొన్నారు.

## సికింద్లాపూర్ లక్ష్మీ నరసింహుడికి జన జాతర



శివ్వంపేట ఫిబ్రవరి 1 జనంసాక్షి
శివ్వంపేట మండలం సికింద్లాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని దట్టమైన అటవీ ప్రాంతం కొండల మధ్య స్వయంభూగా వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర బ్రహ్మోత్సవాలల్లో భాగంగా మూడవ ఆదివారం ఉమ్మడి జిల్లాలోని ప్రాంతాలతో పాటు జంట నగరాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో సికింద్లాపూర్ జాతరకు తరలివచ్చి దేవాలయంలో స్వామివారి దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికీ అభిషేకం, అర్చన, వ్రత మండపంలో దంపతులు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను పెద్ద సంఖ్యలో ఆచరించారు. అంతకుముందు భక్తులు కోనేరులో పుణ్య స్థానాలు ఆచరించి, స్వామి వారికీ తల నీలాలు సమర్పించి, కొండపై ఉన్న దేవాలయానికి కాలినడకన చేరుకొని అక్కడ కూడా అయ్యవారికీ ప్రత్యేక పూజలు చేపట్టారు. మరికొందరు భక్తులు కొండపైన, అలాగే కింది దేవాలయం స్వామి వారికీ ఒడి బియ్యం పోసి వారి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ పరిసరాలతో పాటు చుట్టూ పక్కాల, గుండం వద్ద శుచిశుభ్రత పనులు, కొండపై దేవాలయానికి భక్తులు నేరుగా చేరుకునేలా తగు ఏర్పాట్లు చేశారు. క్రింది దేవాలయంలో కూడా ఎవరికీ ఎటువంటి అసౌకర్యాలు కలవకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి శశిధర్, ఆలయ ప్రధాన పూజారి ధనుంజయ శర్మ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు విద్యాకర్ చారి, సీనియర్ అసిస్టెంట్ నర్సింహా రెడ్డి, అర్చక బృందం, సిబ్బంది, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## భూ కబ్జాదారునిపై చర్య తీసుకోవాలి





**జమాల్పూర్ గ్రామస్తుల డిమాండ్**

రాయికోడ్,పిబ్రవరి 1 (జనం సాక్షి)
తమ పట్ట భూమిని అన్యాయంగా కబ్జా చేస్తూ అందులో నుండి అక్రమంగా రోడ్డు వేస్తున్న భూ కబ్జాదారులపై చర్య తీసుకోవాలని జమాల్పూర్ గ్రామానికి చెందిన బాలరాజ్ తో పాటు పలు రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు వారు సంబంధిత పోలీస్ స్టేషన్లో కబ్జాదారులపై బాధితులు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని జమాల్పూర్ గ్రామ శివారులో హైదరాబాద్ కు చెందిన వినయ్ బాబు అనే వ్యక్తి భూమిని కొనుగోలు చేశారు. వినయ్ బాబు దౌర్జన్యంగా మహాపత్పూర్ గ్రామస్తుల పట్టా భూము ల నుండి రోడ్డు వేస్తున్నారని ఆరోపించారు. అడ్డుకున్న గ్రామస్తులపై తన గ్యాంగ్ తో బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.భూ కబ్జా దారులపై పోలీసులు రెవెన్యూ అధికారులు వెంటనే చర్య తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.



### శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో స్వామీజీ పూజలు

మల్దకల్ ఫిబ్రవరి 1(జనంసాక్షి)అనంతపురం జిల్లాకు చెందిన శ్రీ శృంగేరి విరుపాక్షి మఠం శ్రీనరసింహ భారతి స్వామీజీకి ఆదివారం ఘన స్వాగతం పలికారు.శ్రీ తిమ్మప్పస్వామి క్షేత్రాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, అర్చకులు రమేష్ ఆచారి,రవి చారి,స్వామీజీకి పూర్ణకుంభ స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామీజీ భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ మల్దకల్ శ్రీ తిమ్మప్పస్వామి క్షేత్రం భవిష్యత్తులో ఇంకా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అనంతరం స్వామీజీ ఆశీస్సులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో శేషదాసుల వంశిస్థులు దీరేంద్రదాస్, సీనియర్ మాజీ కౌన్సిలర్ బింసెన్ రావు,చంద్రశేఖర రావు,బాబురావు,మాజీ సర్పంచ్ కొంకతి నరేందర్, రంగనాథ్,రాముడు పాల్గొన్నారు.

### పాఠశాలలోనీటి సమస్యను తీర్చినసర్పంచ్

మల్దకల్ ఫిబ్రవరి 1 (జనంసాక్షి)
మండల పరిధిలోని బిజ్వారంగ్రామంలో గత కొంతకాలంగా పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను ప్రధానోపాధ్యాయులు మహేష్ సర్పంచ్ శైలజ శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. కానీ ఇచ్చిన మాట ప్రకారం తన సొంత నిధులతో తాగునీటి బోరు వేయించి పరిష్కరించారు. నీళ్లు సమృద్ధిగా పడడంతో గ్రామస్తులు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం సర్పంచ్ వై.శైలజ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో సొంత ఖర్చులతో బోరు వేయించి విద్యార్థుల కష్టాలను ఎదుర్కొంటున్న సమస్యను తీర్చారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ కృష్ణ, కాంగ్రెస్ నాయకులు నారాయణ,తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిపక్ష నేతలను వేధించడమే ధ్యేయంగా రేవంత్ సర్కార్





**ఊర్కొండ ఫిబ్రవరి 01, (జనం సాక్షి)**
మాజీ సీఎం కేసీఆర్ని సిట్ విచారణ పేరుతో వేధింపులకు గురిచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రజా సమస్యలను గాలికొదిలేసి,ప్రతిపక్ష నేతలను వేధించడమే ధ్యేయంగా రేవంత్ సర్కార్ పనిచేస్తోందని మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ధ్యాప వీరారెడ్డి అన్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండల కేంద్రంలోబీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ జడ్చర్ల–కోదాడ జాతీయ రహదారిపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ధ్యాప విరారెడ్డి ,మాధారం సర్పంచ్ మల్లేష్,మాజీ సర్పంచులు మ్యాకల శ్రీనివాసులు,కృష్ణ గౌడ్, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు మండల సీనియర్ నాయకులు బక్క జంగయ్య, బాలరాజు, సిద్ధు,అక్బర్, రాజ శేఖర్,శివ గౌడ్,బాలు గౌడ్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**కేసీఆర్‌పై వేధింపులు అప్రజాస్వామికం**
**- తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**

**కల్వకుర్తి ఫిబ్రవరి 1(జనం సాక్షి)**
సిట్ విచారణ పేరిట బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ను వేధించడం అత్యంత దుర్మార్గమైన చర్యగా తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడిపై రాజకీయ కక్షతో చర్యలకు పాల్పడటం రేవంత్ రెడ్డి ప్రభుత్వ అప్రజాస్వామిక వైఖరికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. కేసీఆర్ సిట్ విచారణకు హాజరుకానున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి. తెలంగాణ అంతటా ముఖ్యమంత్రి దేష్టిబొమ్మలను తగలబెట్టడంతో పాటు, నియోజకవర్గ స్థాయిలో భారీ ఎత్తున బైక్ ర్యాలీలు నిర్వహిస్తూ ప్రభుత్వ దమనకాండకు వ్యతిరేకంగా నిరసనలు తెలిపారు. వెల్దండ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. రాజకీయ లబ్ధి కోసం కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకోవడం చరిత్రలో చెడ్డ ఉదాహరణగా మిగిలిపోతుందని హెచ్చరించారు. మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, జిల్లా నాయకులు నాగులు



నాయక్,మాజీ సర్పంచ్ అంజి నాయక్,వార్డు సభ్యులు సునీత ఆనంద్,మాజీ ఎంపీటీసీ హన్మంతు,మాజీ ఎంపీటీసీ లింగం, ఉప సర్పంచ్ అల్వాల్ యాదవ్, అంజి మాస్టర్, అశోక్, రవి, రాజు పాల్గొన్నారు.

**రేవంత్ రెడ్డి అక్రమ కేసుల బనయింపు మానుకో**

శివ్వంపేట ఫిబ్రవరి 1 జనంసాక్షి:
బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు బనయించడానికి ముఖ్యమంత్రి పూనుకున్నారని అందులో భాగంగానే బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కెసిఆర్ కు సిట్ నోటీసులు జారీ తప్ప సీఎం రేవంత్ రెడ్డి తన పాలన లో సాధించిదేమిలేదని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మాజీ జడ్పీటీసీ పబ్బా మహేశ్ గుప్తా ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అన్ని గ్రామాల నుంచి



మండల నాయకులు, శ్రేణులందరూ మండల కేంద్రమైన శివ్వంపేటకు చేరుకొని శివ్వంపేట లోని తూప్రాన్ నర్సాపూర్ ప్రధాన ప్రధాన రహదారిపై నల్లజండాలతో రాస్తారోకో నిర్వహించి, ప్రధాన రోడ్డుపై రాస్తారోకో చేపట్టారు. పార్టీ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ గౌడ్, సర్పంచులు కల్లూరి హనుమంతరావు, వెంకటేశ్వర్, నారాయణరావు, సోము కృష్ణవేణి అశోక్, ప్రవీణ్ గౌడ్, విజయ్ నాయక్, అమృత అశోక్ గౌడ్,గుణంగారి రాజు,గ్రామ కమిటీ అధ్యక్షులు లక్ష్మీనర్సయ్య, పవన్ గుప్త, చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా పాల్గొన్నారు.

**కేసీఆర్‌పై సిట్ విచారణ రాజకీయం కక్ష సాధింపే...**

**రేగోడ్ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నల్ల బడ్జిలతో నిరసన**

రేగోడ్,ఫిబ్రవరి01(జనంసాక్షి):
రేగోడ్ మండల కేంద్రం లోని మహాత్మ గాంధీ చౌక్ వద్ద తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారికి కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజకీయ కక్షలో భాగంగా సిట్ నోటీసులు ఇవ్వడం సిగ్గుచేటు చర్యని ఆదివారం రేగోడ్ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేసీఆర్ ఆదేశాలతో మన అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పిలుపు మేరకు నిరసన కార్యక్రమం పార్టీ శ్రేణులు చేపట్టారు. ఈ సందర్బంగా మండల అధ్యక్షులు బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శి సుంకె రమేష్,పీఏసీఎస్ చైర్మన్ రాజు యాదవ్ మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యుడు మోయిజ్,రేగోడ్ గ్రామ పార్టీ అధ్యక్షుడు రాచోటి సుభాష్, సర్పంచ్ నర్సింలు,మాజీ ఎంపిటిసి నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.







## భారాస నిరసన జ్వాల...

పాపన్నపేట, ఫిబ్రవరి 1 (జనంసాక్షి) : రేవంత్ సర్కార్ సిట్ విచారణ పేరుతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడంతో భారాస శ్రేణులు మండిపడ్డారు. ఎల్లాపూర్,గాంధారిపల్లి,కొడుపాక గ్రామాలలో గులాబీ కార్యకర్తలు నిరసన తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. వద్దురా నాయన .. కాంగ్రెస్ పాలన అంటూ రాష్ట్ర సీఎం కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నాయకులు సిద్దయ్య,అజయ్ కుమార్,అంజిరెడ్డి,బాలరాజు,రవి తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌కు నోటీసులు ప్రతీకార రాజకీయాలకు పరాకాష్ట

**మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి, మెదక్ ఎన్నికల ఇన్చార్జి మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్**

మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 1 (జనం సాక్షి):
సీఎం రేవంత్‌రెడ్డి విచారణ పేరుతో ప్రతీకార రాజకీయాలకు తెర తీశారని మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి, మెదక్ ఎన్నికల ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్



ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం బిఆర్ ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు రేవంత్ రెడ్డి డైవర్షన్ పోలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు.ఇందులో భాగమే తల తోక లేని ఫోన్ ట్యాపింగ్ కేసు అని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నదని ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి. జగపతి, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ. ఆంజనేయులు, నాయకులు జుబెర్ అహ్మద్,గౌస్ ఖురేషి,సున్నం నరేష్ శంకర్,మహిళా నాయకులరాలు రాధా తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌ను బదనాం చేసేందుకు కుట్ర

**- కొల్చారం మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు గౌరీ శంకర్**

మెదక్, ఫిబ్రవరి 1(జనం సాక్షి): ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేసీఆర్‌కి సిట్ నోటీస్ జారీ చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం. రాజకీయ కక్ష సాధింపులో భాగం... కేసీఆర్ మీద సిట్ అని, పొటు అని, పటు అని భారత రాష్ట్ర సమితి పార్టీని బదునాం చేసి, మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించాలని కపట నాటకం ఎత్తుకున్నారని కొల్చారం మండలం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాంపల్లి గౌర్ శంకర్ గుప్తా నిప్పులు చెరిగారు. మెదక్ జిల్లా లోని మండల కేంద్రమైన కొల్చారం బస్టాండ్ వద్ద బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బి ఆర్ఎస్ శ్రేణులు ఆదివారం రాస్తారోకో నిర్వహించారు. ముత్యంగారి సంతోష్ కుమార్ మాట్లాడుతూ విచారణ పేరుతో కాలయాపన చేయకుండా... బిఆర్ఎస్ పార్టీని బదనాం చేసేందుకు సీఎం కుట్ర పన్నుతున్నారని, దమ్ముంటే అరెస్టు చేయాలన్నారు. కొల్చారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, పైతర సర్పంచు యాబన్నగారి రవితేజ రెడ్డి, సర్పంచులు కోరబోయిన లక్ష్మీ పెంటయ్య, అరిగే స్వర్ణలత విజయ్ కుమార్, చిన్నారం ప్రభాకర్, మాజీ సర్పంచ్ గోదావరి, శ్రీధర్ గౌడ్, లంబాడి చందర్, సాజీద్ఖాన్, బాగారెడ్డి, ముత్యం ప్రవీణ్ కుమార్, రంగారెడ్డి, వేమారెడ్డి, ధనరాజ్, కొరంపల్లి గోపి, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, చిన్న రాములు, నింగోళ్ల చెన్నయ్య, చింతల కృష్ణ, ఆశమ్మోల సత్తెనరి, ఎండుగుల కృష్ణ, సాయిని సిద్దిరాములు, గౌరీశంకర్, సంగమేశ్వర్, కిష్టాపూర్ నాగరాజు, గుడాల నర్సిములు, దుర్గాప్రసాద్ గౌడ్, చాకలి శ్రీను, గ్యాస్ కృష్ణ, నహీం బాబా తదితరులు పాల్గొన్నారు. అలాగే తుక్కాపూర్‌లో సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు, ఉప సర్పంచ్ ఆరే రవీందర్ ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన తెలిపారు.





## సిద్దిపేట జిల్లా అధ్యక్షునిగా మహాదేవుని శ్రీనివాస్

సిద్దిపేట బ్యూరో ఫిబ్రవరి 1 (జనం సాక్షి): సిద్దిపేట జిల్లా కేంద్రంలో వీరశైవ లింగాయత్ సమాజం భవనంలో పట్టణ అధ్యక్షులు నరుకుల శివప్ప, జిల్లా గౌరవాధ్యక్షులు భద్రప్ప ఆధ్వర్యంలో జరిగిన జిల్లా కమిటీ ఎన్నికలలో గౌరవ జిల్లా అధ్యక్షులుగా ఆకుల భద్రప్ప అధ్యక్షులుగా మహాదేవుని శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఆకుల ప్రశాంత్ ఏకగ్రీవంగా ఎన్నుకో బడ్డారు. జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యుల, ప్రతినిధుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమ ంలో సిద్దిపేట జిల్లా గౌరవ అధ్యక్షులు ఆకుల భద్రప్ప పట్టణ గౌరవ అధ్యక్షులు నరు కుల శివప్ప పట్టణ అధ్యక్షులు గౌరీ శంకర్, పట్టణ కమిటీ కార్యవర్గ సభ్యులు వివిధ మండలాల అధ్యక్షులు కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణంలో మాజీ ఎంపిటిసి



చిన్న శంకరంపేట ఫిబ్రవరి 1 (జనం సాక్షి)

మండలంలోని మడూర్ మాజీ ఎంపీటీసీ వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన కర్రోళ్ల నాగరాజు కమ్మరిపల్లి గ్రామంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహోత్సవంలో కర్రోల్ల అనురాధ–నాగరాజు (మాజీ ఎంపీటీసీ) కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక ప్రముఖులు బోండ్ల దుర్గయ్య , సారెగల్ల రాజేశ్వర్, తదితర భక్తులు పాల్గొని స్వామివారి కళ్యా ణాన్ని దర్శించుకొని ఆశీర్వాదాలు పొందారు. భక్తుల సందడితో, ఆధ్యాత్మిక వాతావరణంతో కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది.

## వైభవంగా వనదుర్గమ్మ పల్లకీ సేవా



పాపన్నపేట, ఫిబ్రవరి 1 (జనంసాక్షి) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం. ఆదివారం మాఘ పౌర్ణమి పురస్కరించుకొని వనదుర్గా క్షేత్రంలో పల్లకీ సేవా వైభవంగా నిర్వహించారు. ఉత్సవ విగ్రహాన్ని పల్లకీ లో ప్రతిష్ఠించి వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. అర్చకులు శంకర్ శర్మ అమ్మవారి కీ ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. రాజగోపురం,శివాలయం ముందు నుండి ఈ పల్లకీ ఊరేగింపు కార్యక్రమం కన్నుల పండువగా సాగింది. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి మాతను దర్శించుకున్నారు.

## మాజీ సింగల్ విండో అధ్యక్షుడు యుగేందర్ రెడ్డి మృతి



మల్లకల్ ఫిబ్రవరి 1(జనంసాక్షి) జోగులాంబ గద్వాల జిల్లా మల్లకల్ మండలం ఎల్కూరు గ్రామానికి చెందిన మాజీ సింగల్ విండో అధ్యక్షుడు యుగేందర్ రెడ్డి(70)ఆదివారము అనారోగ్యంతో మృతి చెందాడు.ఈయన గత కొంతకాలంగా ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నాడు. ఎల్కూరు గ్రామంలో సోమవారం అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మల్లకల్ సింగల్ విండో అధ్యక్షుడిగా పని చేశారు.మృతునికిభార్యతో పాటు ఇద్దరు కూతుర్లు ఉన్నారు. ఈయన మృతి పట్ల కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ సత్యారెడ్డి గ్రామానికి చేరుకొని భౌతికాయంపై పూలమాలవేసి నివాళులర్పించారు.పలు రాజకీయ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# పరమేశ్వరునికి శివ మాలదారుల రుద్రాభిషేకం



మెదక్, ఫిబ్రవరి 1 (జనం సాక్షి): ఆది దేవుడు పరమేశ్వరుని కరుణా కటాక్షాలు ప్రజలందరికి కలగాలని స్వాములు (మాలధారులు) మాఘం మాసం పురస్కరించుకొని ఆదివారం మెదక్ జిల్లా మండల కేంద్ర మైన కొల్చారం శివాలయం లో శివ స్వాములు గంగసాని వనిత రాజిరెడ్డి, కుమ్మరి జ్యోతి నాగరాజు దంపతులు శివలింగానికి బిల్వ దళాలు, విభూతి, పంచామృతాలతో రుద్రాభిషేకం చేశారు. గురు స్వామి మనోహర్ గౌడ్ నేతృత్వంలో ఆలయ పూజారి మురళీధర్ మంత్రోత్సాహరణల మధ్య స్వామి కి అభిషేకం చేశారు. ఈ అభిషేకం లో గురుస్వామి సత్యం, అరవింద్, భూపాల్, ప్రతాప్ రెడ్డి, అనిల్, శ్రీకాంత్, నాగేందర్, సంగమేశ్వర్, అశోక్ గౌడ్, చిన్న రాములు దశరథం, రఘు తదితరులు ఉన్నారు.

# జిగేలుమన్న.. జోడెడ్ల జాతర



**వేలాది పశుసంపదతో తరలివచ్చిన రైతాంగం**

**ఉత్తమ పశుపోషకులకు ప్రోత్సాహాలను అందజేసిన డీఎస్పీ, ప్రముఖ శిల్పి డాక్టర్ బసవరాజ్**

**న్యాల్ కల్ దర్గా ఉత్సవాలకు తరలివచ్చిన భక్తజనం**

న్యాల్ కల్, ఫిబ్రవరి 01, (జనం సాక్షి) : తరలివచ్చిన వేలాది పశుసంపద, రైతాంగం, భక్తులతో.. న్యాల్ కల్ దర్గా ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు జరిగిన జోడెడ్ల జాతర జిగేలుమంది. తెలంగాణ రాష్ట్రంలోనే న్యాల్ కల్ దర్గా ఉత్సవాలు ఓ ప్రత్యేకం. 359వ ఉర్సు ఉత్సవాల్లో భాగంగా ఆదివారం జరిగిన జోడెడ్ల జాతరకు జహీరాబాద్ డిఎస్పి సైదా నాయక్, రూరల్ సీఐ జక్కుల హనుమంతు, ఎస్సై సుజిత్, ప్రముఖ శిల్ప కళాకారుడు డాక్టర్ హోతి బసవరాజ్, పలువురు నాయకులు హాజరై ఉత్తమ పశు పోషకులకు ప్రోత్సాహాలను అందజేశారు.



తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుండి వేలాదిగా తల్లి వచ్చిన పశు సంపదతో దర్గా క్షేత్రం జిగేలుమంది. పలువురు రైతులు ఉత్తమ పశుపోషకులను ఎంపిక చేశారు.

**ఉత్తమ పశుపోషకులకు ప్రోత్సాహకాల అందజేత...**

న్యాల్ కల్ స్వగ్రామి, రాష్ట్రపతి చేత ఉత్తమ పురస్కారాన్ని అందుకున్న ప్రముఖ శిల్పి, హోతి బసవరాజ్ గత దశాబ్దానికి పైగా కీర్తి శేషులు గిరిజ బాయి – అడివప్పల జ్ఞాపకార్థం శిల్పి బసవరాజ్ ఉత్తమ పశుపోషకుల రైతులను గుర్తించి ప్రోత్సాకాలను అందజేశారు. కార్యక్ర మంలో భాగంగా స్థానిక డిఎస్పి, సిఐ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్ రెడ్డి, తదితరులు ప్రముఖ శిల్పి చేపడుతున్న కార్యక్రమాన్ని గుర్తు చేస్తూ అభినందించారు.

జాతరోత్సవ వేడుకకు కుల మతాల కతీతంగా వేలాది భక్తజనం, వేలాదిగా వివిధ రకాల వాహనాలతో ఉర్సు క్షేత్రం కోలాహలంగా మారింది. పలువురు అధికారులు, నాయకులు, నిర్వాహక భక్తులు, భక్తులు దర్గాను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఉత్సవ నిర్వాహక అధ్యక్షుడు యూనస్ ఖాన్ ఆధ్వర్యంలో జనవరి 30న ప్రారంభమైన దర్గా ఉత్సవాలు ఫిబ్రవరి 6 వరకు కొనసాగాలు ఉన్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి న్యాల్ కల్ లోని ఖురేషిల గంధం ఊరేగింపు కొనసాగనుంది.



## బిఆర్ఎస్ బైక్ ర్యాలీతో దద్దరిల్లిన పేట



నారాయణపేట జిల్లా బ్యూరో ఫిబ్రవరి 1(జనం సాక్షి):తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నుసిట్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ నారాయణపేట జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి, మున్సిపల్ ఎన్నికల పరిశీలకులు జనగామ మాజీ ఎమ్మెల్యే ముత్యం రెడ్డి యాదగిరి రెడ్డిల ఆధ్వర్యంలో ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రం లో చేపట్టిన బిఆర్ఎస్ బైక్ ర్యాలీ తో నారాయణపేట పట్టణం ఒక్కసారిగా దద్దరిల్లి పోయింది. సింగారం చౌరస్తా లోని జిల్లా పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ పట్టణ పురవీధుల మీదుగా కొనసాగుతూ సత్యనారాయణ చౌరస్తా వరకు చేరుకుంది.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షులు ఎస్. రాజేందర్ రెడ్డి, మున్సిపల్ ఎన్నికల పరిశీలకులు జనగామ మాజీ ఎమ్మెల్యే ముత్తి రెడ్డి యాదగిరి రెడ్డి లు కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. కేసీఆర్ ను టచ్ చేస్తే రాష్ట్రం అగ్ని గుండంగా మారుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ది కోడి దామాక్ అంటూ ఆయన ఫోటో కు కోడి తలకాయ పెట్టి నిరసన తెలుపుతూ దహనం చేశారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీలో చేరికలు

## ఆహ్వానించిన టీజీ ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



సదాశివపేట ఫిబ్రవరి 1(జనం సాక్షి) సదాశివపేట మున్సిపాలిటీ పరిధిలోని 23,24,4 వార్డులకు చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి టీజీ ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సదాశివపేట పట్టణంలోని 23 వార్డు భూ లక్ష్మమ్మ గుడి వద్ద మాజీ కౌన్సిలర్ ఎగమామిడి అనంతమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ యువకులు, మహిళలు అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు అన్ని విధాల సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ప్రజాపాలన చూసి పలువురు పార్టీలోకి వచ్చారని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో పట్టణంలో అత్యధిక వార్డుల్లో పార్టీ అభ్యర్థులు గెలిపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడీల రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు,వార్డు ఇంచార్జీ కోదూరి శరత్ ఉన్నారు.

## గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యం

### - గ్రామ సర్పంచ్ ప్రసాద్ గౌడ్

వెల్దండ ఫిబ్రవరి 01 (జనంసాక్షి) : మండలంలోని బొల్లంపల్లి గ్రామంలో గల ఆంజనేయస్వామి దేవాలయంలో భక్తుల సౌకర్యార్థం కోసం, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. గ్రామ సర్పంచ్ సత్తూరి ప్రసాద్ గౌడ్ ప్రత్యేక చొరవతో నూతన బోరు మోటార్ ను ప్రారంభించడం జరిగింది. ఆలయంలో ఏళ్ల తరబడి ఉన్న నీటి సమస్యను పరిష్కరించినందున గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చల్లా వెంకట్ రెడ్డి, ఉపసర్పంచ్ చొప్పరి.రామకృష్ణ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదయ్య, వెల్దండ వాసవి క్లబ్ అధ్యక్షులు ఆలంపల్లి కృష్ణ, బ్రహ్మచారి, బోజచారి, అంజయ్య చారి, జగన్ చారి, రమేష్ చారి, పడాల వెంకటేష్,కొమ్ము రవి, సిహెచ్ లక్ష్మయ్య, సందీప్, శివ స్వాములు బన్నీ, అల్లాజీ, పారిశుద్ధ కార్మికులు పరమేశ్వర్, గ్రామ యువకులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణను విజయవంతం చేయండి

వెల్దండ ఫిబ్రవరి 01 (జనంసాక్షి) : మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామపంచాయతీ చల్లపల్లిలో బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యచరణను విజయవంతం చేయాలని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పకాడి బసవయ్య, ఉపాధ్యక్షులు కొమ్ము పర్వతాలు అన్నారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో కమిటీ సభ్యుల, గ్రామ ప్రజల నిర్ణయం మేరకు ఏప్రిల్ రెండో వారంలో విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బసవయ్య మాట్లాడుతూ.. గ్రామంలో దాదాపు 12 సంవత్సరాలుగా అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణకు నోచుకోలేదని, ఇప్పటికైనా కమిటీ సభ్యుల, గ్రామ ప్రజల, గ్రామ యువకుల సహకారంతో ఆవిష్కరించి, అంబేద్కర్ యొక్క ఆశయ సాధనాలను కొనసాగించాల్సిన బాధ్యత గ్రామంలోని ప్రతి యువకుడు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు పకాడి జయప్రకాష్, సహాయ కార్యదర్శి పడాల పర్వతాలు, ప్రధాన కార్యదర్శి పోలే అంజయ్య, కోశాధికారి పెద్దులు, సహాయ కోశాధికారి పకాడి జగదీశ్వర్, సలహాదారులు కొమ్ము వెంకటయ్య, కొమ్ము అంతయ్య, పడాల వెంకటేష్,కొమ్ము రామస్వామి, పోలే రంగయ్య, అయోధ్య, విజయ్ కుమార్, కొమ్ము రవీందర్, బసవరాజ్, కొమ్ము సాయికుమార్, ప్రేమ కుమార్, పోలే జంగయ్య, పకాడి జంగయ్య, పకాడి అంజయ్య, పకాడి రామాంజనేయులు,పకాడి గోవర్ధన్, మనోహర్, గ్రామ యువకులు పాల్గొన్నారు.



## కన్నుల పండుగగా వేంకటేశ్వర స్వామి రథోత్సవం

పెంట్లవెల్లి, ఫిబ్రవరి1(జనంసాక్షి): పెంట్లవెల్లి మండల కేంద్రంలో వెలసిన శ్రీ అలివేలు మంగ సమేత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం ఆదివారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ ట్రస్ట్ చైర్మన్ జడ్జి జంగం జీవన్ కుమార్ ప్రత్యేక పూజలు చేసి అనంతరం రథోత్సవాన్ని ప్రారంభించడంతో ఏడుకొండలస్వామి వెంకటరమణ గోవిందా గోవిందా అంటూ గోవింద నామస్మరణాలతో పెంట్లవెల్లి పట్టణం అంతా మార్మోగింది. రథోత్సవాన్ని కొల్లాపూర్ సి. ఐ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, పెంట్లవెల్లి సర్పంచ్ మారుపాకుల చిట్టెమ్మ, మాజీ సర్పంచ్ రాజేష్, నాయకులు సురేందర్ గౌడ్, నరేందర్ రెడ్డి, గోవురాజు, ఎస్ఐలు రామన్ గౌడు, బండారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.







## 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం

### - భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 01 : పదేళ్ల బీఆర్ ఎస్ పాలనలో నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో వేల కోట్ల రూపాయలు దోచుకున్నారని బీఆర్ఎస్ నేతలపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి మండిపడ్డారు. ఆదివారం చేర్యాల పట్టణంలోని కొమ్మూరి నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ఉద్యమకారులను అరెస్ట్ చేసినప్పుడు ఆత్మగౌరవం గుర్తు రాలేదా..? అని ప్రశ్నించారు. డిసెంబర్ 4న ఓటమి భయం పట్టడంతో ఇంటెలిజెన్స్ కార్యాలయంలో ఫోన్ ట్యాపింగ్ డేటాను తగలబెట్టారని ఆరోపణలు చేశారు. నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల పేర్లు విడుదల




చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 01 : చేర్యాల మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం చేర్యాల పట్టణంలోని కొమ్మూరి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ప్రకటించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. 1వ వార్డు ఒగ్గు వెంకటమ్మ-మల్లేశం, 2వ వార్డు ముస్త్యాల తేజ-కాటం సంజీవులు, 3వ వార్డు కొమ్ము రాజేశ్వరి నర్సింగరావు, 4వ వార్డు వంగ జయలక్ష్మి, 5వ వార్డు వెలుగల దుర్గయ్య, 6వ వార్డు ముస్త్యాల కృష్ణ, 7వ వార్డు పోతుగంటి ప్రసాద్, 8వ వార్డు సందుల సురేష్, 9వ వార్డు మామిడాల నాగరాజు, 10వ వార్డు తుమ్మలపల్లి లీల-సంజీవులు, 11వ వార్డు గస్క వసంతి, 12వ వార్డు ఎండి. షరీఫా బేగం-ఖాజా లను అభ్యర్థులుగా ప్రకటించారు.

## కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ను నిరసిస్తూ ప్రతులను దగ్ధం చేసిన సిఐటియు

అమీన్పూర్, ఫిబ్రవరి 1 (జనం సాక్షి) కేంద్ర ప్రభుత్వం ఆదివారం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మికులకు కర్షకులకు సామాన్య ప్రజలకు ఉపయోగపడని బడ్జెట్ అని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పాండు రంగారెడ్డి అన్నారు. బడ్జెట్‌ను నిరసిస్తూ బీరంగూడలో బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మికవర్గానికి, రైతాంగానికి, మధ్య తరగతికి,పేదలకు పూర్తిగా వ్యతిరేకమైనదని సిఐటియూగా దీన్ని వ్యతిరేకిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు నాయిని నర్సింహారెడ్డి, మండల నాయకులు జార్జ్, వెంకటేశ్వరరావు, మని రాజు, నరేంద్ర కుమార్, మూర్తి, శ్రీనివాస్ పాల్గొన్నారు.



### ఎన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగేది లేదు..

# కేసీఆర్ ముద్ర చెరిగేది కాదు

### దొంగ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్కు ప్రజలు తగిన బుద్ధి చెబుతారు

### రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమంలో మాజీ మండల రైతు సమితి అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి



**బిజినపల్లి జనం సాక్షి ఫిబ్రవరి 1 :** ఎవరు ఎన్ని కుట్రలు చేసి కేసీఆర్ పై ఎన్ని చిల్లర కేసులు పెట్టిన అవన్నీ కెసిఆర్ ను టిఆర్ఎస్ ను గాని ఏమీ చేయలేవని కుట్రలు చేసినంత మాత్రాన కాంగ్రెస్ గ్రాపు పెరిగేది లేదని కెసిఆర్ ముద్ర చెరిగేది కాదని టిఆర్ఎస్ మండల మాజీ రైతు సమితి అధ్యక్షులు నెలికంటి మహేశ్వర్ రెడ్డి అన్నారు సిట్ట్ విచారణకు హాజరుకావాలని కెసిఆర్ కు నోటీసులు ఇవ్వడంతో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆదివారం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ఎన్నో దొంగ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రాణత్యాగానికి పాల్పడి తెలంగాణను సాధించిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ను సిట్టు విచారణ అంటూ వేధించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు ఇలాంటి కేసులకు భయపడే వ్యక్తి కెసిఆర్ కాదని అన్నారు. కాంగ్రెస్ అసమర్థతలను కప్పిపుచ్చుకోవడం కోసమే హామీలపై ప్రజల దృష్టిని మరల్చడం కోసమే చిల్లర కేసులు నోటీసులంటూ కేసిఆర్ ను బెదిరించాలని చూస్తున్నారని ఇలాంటి చిల్లర కేసులకు భయపడే వ్యక్తి కెసిఆర్ కాదని పేర్కొన్నారు. 420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం గడచిన రెండేళ్లలో ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేకపోయారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు అల్లోజీ, కంపెనీల పర్వతాలు, మోహన్, మేస్త్రికృష్ణయ్య, బాలనాగయ్య, శ్రీను, పరశురాములు, రాజు, గఫూర్, రిజ్వాన్, చిరంజీవి, కోటరాజు, బాలపీరు, మధు, ప్రశాంత్, అంజి, సాయిబాబు బి రాజు తదితరులున్నారు.

# అనారోగ్యంతో నిరుపేద దుబ్బుల కళాకారుడు మృతి





**చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 01 :** చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన కళ్యాణం దుబ్బుల కనకయ్య (48) అనారోగ్యంతో బాధపడుతూ సిద్దిపేటలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తుది శ్వాస విడిచారు. ఆ కుటుంబం రెక్కాడితే కానీ డొక్కాడని కడుపేదరికంతో దుర్భర జీవనం కొనసాగిస్తూ దుబ్బుల కులవృత్తితో పాటు కూలి పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. కుటుంబ పెద్దదిక్కు అయిన కనకయ్య గత కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ రోగాల బారిన పడడంతో ఆ కుటుంబం రోడ్డున పడే పరిస్థితి ఏర్పడింది. భార్య మంగవ్వ భర్త కనకయ్యను బ్రతికించడం కోసం కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించడంతోపాటు భర్తను అనేక ఆసుపత్రుల చుట్టూ త్రిప్పి అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదురైనప్పటికీ భర్తను రక్షించడం కోసం తీవ్ర ప్రయత్నం చేశారు. ఎంత ప్రయత్నం చేసినా మృత్యువు వెంటాడింది. కుటుంబ పెద్ద దిక్కున కోల్పోవడంతో ఆ కుటుంబం బోరున విలపిస్తూ కన్నీరు మున్నీరయ్యారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఆకుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# రామాలయంలో వైభవంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



**నాగర్‌కర్నూల్ ఫిబ్రవరి 1 (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీ లోగల శ్రీసీతారామచంద్ర స్వామి దేవాలయంలో మాఘపౌర్ణమి సందర్భంగా అదివారం నాడు నిర్వహించిన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు అత్యంత వైభవంగా వేదమంత్రోచరణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు రామాలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజాన్ అయ్యంగార్ తెలిపారు. సూక్ష్మంలో మోక్షమార్గం పొందుటకు భగవంతుని కృపాకటాక్షాలకు కలియుగ ఆరాధ దైవమైన విష్ణుమూర్తి సత్యనారాయణ స్వామి వారిని భక్తియుక్తంగా కొలవాలని ఆయన సూచించారు. ఆదివారం నాడు 12మంది దంపతులతో సత్యనారాయణ స్వామి వ్రతాలు జరిగాయని అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. మహా మంగళహారతి వివిధ నక్షత్ర హారతులు ప్రత్యేక తీర్థ ప్రసాదాల గోష్టి నిర్వహించారు. రామాలయ అన్నప్రసాద కమిటీవారిచే పాల్గొన్న భక్తులందరికీ అన్న ప్రసాదాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో సహాయ అర్చకులు కందాడై శ్రీనివాసచార్యులు, కరుణశ్రీ, అర్థం రవీందర్, మల్లేష్, రమాదేవి, శారద, మన్యపురెడ్డి, గొల్ల రాములు, కాంతయ్య, శ్రీనివాసులు, పాండు, శివ, శంకర్, గిరి, బాలరాజు, సందీప్, పద్మ, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# ఈత చెట్లు దగ్ధం

**ఆర్మూర్, ఫిబ్రవరి 1 (జనంసాక్షి) :** ఆర్మూర్ డివిజన్ పరిధిలోని మోర్తాడ్ మండల కేంద్రంలో తిమ్మాపూర్ వైపు వెళ్లే మార్గంలో వరద కెనాల్ ను అనుకోని ఉన్న ఈత చెట్లు దగ్ధమయ్యాయి. గ్రామానికి చెందిన గౌడ కులస్తులు కల్లు గీస్తూ వాటిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఆ ప్రాంతంలో శనివారం ఉదయం కల్లు తీసుకొని గీత కార్మికులు ఇంటికి వెళ్ళారు. సాయంత్రం ఈత చెట్ల కల్లు గీసేందుకు వెళ్లగా సుమారు 20కిపైగా ఈత చెట్లు దగ్ధం కావడం జరిగింది. ప్రమాదం ప్రమాదవశాత్తు జరిగిందా..? గుర్తు తెలియని దుండగులు కుట్ర పన్నారా..? అనేది విచారణ చేపట్టాలని గీత కార్మికులు కోరుతున్నారు.



# విద్యతో పాటు విలువలను పెంపొందించుకోవాలి

### విద్యార్థి దశలో ఇంటర్ విద్య ముఖ్యం : ఎంజీయూ టీపీడీఎంఏ అధ్యక్షులు తీకుళ్ల శ్రీనివాస్ రెడ్డి



**సూర్యాపేట (జనంసాక్షి):** విద్యార్థులు విద్యలో రాణించడంతోపాటు విలువలను పెంపొందించుకోవాలని మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలో తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల యాజమాన్యం సంఘం అధ్యక్షులు తీకుళ్ల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సాయిగౌతమి జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సాయి గౌతమి జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యతో పాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి అవసరమైన అన్ని నైపుణ్యాలను, విలువలను నేర్పిస్తున్నట్లు తెలిపారు. కార్పొరేట్ కళాశాలకు ధీటుగా ఇంటర్ విద్యలో సాయి గౌతమి కళాశాల ముందంజలో ఉందని అన్నారు. పేద విద్యార్థులకు ఫీజులో రాయితీ ఇవ్వడంతో పాటు ఉన్నతంగా రాణిస్తున్న విద్యార్థులకు చేయూతను అందిస్తున్నట్లు తెలిపారు. కళాశాల అభివృద్ధికి సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులకు నేర్చుకోవాలనే తపన ఉంటే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని తెలిపారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలో టాప్ కాలేజీ అయినా స్పందన డిగ్రీ కళాశాలలో నాణ్యమైన విద్యతోపాటు విద్యార్థులకు ప్లేస్మెంట్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు గ్రూప్ వన్ ఆఫీసర్, ఆ కళాశాల పూర్వ విద్యార్థి నరేష్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ యరగాని లక్ష్మయ్య గౌడ్, కరస్పాండెంట్ భగవాన్ రెడ్డి, కళాశాల డైరెక్టర్ తీకుళ్ల సోమిరెడ్డి, శేరి శ్రీనివాసరెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

